

2లో

# వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యేలు కేపి, ఉడుముల


RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

జులై : 11 గురువారం సంపుటి : 28 సంచిక : 166


## డీజీపీని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎమ్మెల్యేలు



అగ్ని న్యూస్, ఒంగోలు: రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు చేపట్టిన ద్వారకా తిరుమలరావు ను మంగళగిరి లోని డీజీపీ కార్యాలయంలో జిల్లా కు చెందిన పలువురు ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా వేసి, పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై చర్చించారు. శాంతి భద్రతల పరిరక్షణలో సమర్ధవంతంగా జిల్లా పోలీసులు పని చేసేలా దృష్టి సారించాలని ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంలో బుధవారం యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే చంద్ర శేఖర్, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే తాటిపర్తి మాట్లాడుతూ, కలెక్టర్ అన్సారియా యర్రగొండపాలెం నియోజకవర్గం లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అని హామీ ఇచ్చారు అని అన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలి



### - జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

అగ్ని న్యూస్,ఒంగోలు : మధ్యాహ్నం భోజన పథకం రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలి అని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. బుధవారం మధ్యాహ్నం ఆమె ఒంగోలు నగరంలోని పి.వి.ఆర్. నగరపాలక బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో భోజనం తింటున్న విద్యార్థులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా.. లేదా.. అని విద్యార్థులను ఆరా తీశారు. స్వయంగా కలెక్టర్ కూడా భోజనం తిని దాని నాణ్యత ను పరిశీలించారు.మెనూ చార్టును పబ్లిక్ గా డిస్ప్లే చేయాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు 2లో

## ప్రధాన రోడ్లకు మహర్దశ కల్పించాలి

### - మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కోరిన ఎరిక్షన్



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: త్రిపురాంతకంలోని అమ్మవారి గుడి వద్ద గల సాగర్ బ్రిడ్జి నిర్మాణం,పుల్లల చెరువు నుండి యర్రగొండపాలెం నూతన రోడ్లను డబుల్ రోడ్డుగా ఆధునీకరించాలని విజయవాడలో 2లో

## వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యేలు కేపీ, ఉడుముల

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్, గిద్దలూరు: మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని బుధవారం తాడేపల్లి కార్యాలయంలో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, ఇంచార్జి కేపీ నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగానియోజకవర్గం లో పరిస్థితి ని వివరించారు. గట్టి పోటీ ఇచ్చినప్పటికి, పోస్టల్ ఓట్లతో తక్కువ ఓట్ల తేడాతో ఓటమి పాలైన విషయం వివరించారు.అనంతరం మాజీ సీఎం జగన్ మాట్లాడుతూ ఓటమితో ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని, ప్రజా సమస్యలపై పోరాడాలని సూచించారు.పార్టీ కార్యకర్తలకు,నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు.

## మధ్యాహ్న భోజన పథకం రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి**

అందించడానికి ప్రభుత్వం సరఫరా చేస్తున్న కోడిగుడ్లు, వేరుశనగ చిక్కీల రికార్డులను ఆమె పరిశీలించారు. ఈ రికార్డుల నిర్వహణ సరిగా లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రధాన రోడ్లకు మహర్దశ కల్పించాలి

**మొదటి పేజీ తరువాయి**

రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కలసి విజ్ఞప్తి చేశారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో రోడ్ల దౌర్భాగ్య పరిస్థితి గురించి మంత్రిదృష్టికి తీసుకెళ్లారు. ఎరిక్షన్ బాబు వినతికి మంత్రి బీసీ జనార్ధన్ సానుకూలంగా స్పందించారు. త్వరలో నూతన రోడ్లు, డబల్ రోడ్డు, బ్రిడ్జ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గం లో ప్రధాన రహదారుల స్థితి మారుస్తామని, మంత్రులు ఇందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు అని అన్నారు.

## చెత్తతో పేరుకుపోయిన ప్రధాన పంట కాలువ

### - వ్యాధులకు గురవుతున్న ప్రజలు



అగ్ని న్యూస్,కంభం: పట్టణంలోని ప్రధాన పంట కాలువలలో చెత్తాచెదారం నిండిపోవడంతో దుర్వాసన, దోమల బెడదతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. సంబంధిత ఇరిగేషన్ అధికారులు, పంచాయతీ అధికారులు కాలువలు శుభ్రం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మహానందిలో యువకుని పై చిరుత దాడి



అగ్ని న్యూస్,నంద్యాల: జిల్లా లోని మహానంది క్షేత్రం లో ఉన్న ఈశ్వర్ కాలనీలో చిరుత సంచారం అలజడి రేపుతోంది. కాలనీ లో నివసిస్తున్న నాగు అనే యువకుడు బహిర్భూమికి వెళ్లగా, యువకుడి పై చిరుత దాడి చేయడం సంచలనంగా మారింది.చిరుత దాడి నుంచి యువకుడు తప్పించుకోవడం తో ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ సంఘటనతో ఈశ్వర్ కాలనీ వాసులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు.గత కొన్ని రోజులుగా మహానంది పరిసరాల్లో చిరుత సంచరిస్తున్నట్లు కథనాలు వస్తుండడం తెలిసిందే.

## పంచాయతీ రాజ్....రూరల్ డెవలప్మెంట్ కమీషనర్ ను కలిసిన ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: తాడేపల్లి లోని పంచాయతీరాజ్ శాఖ కార్యాలయంలో పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ కె.కన్నబాబుని, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మర్యాదపూర్వకంగా కలిసారు... ఈ సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఉన్న గ్రామాల్లో మౌలిక వసతులు, అభివృద్ధికి తోడ్పాటు నివ్వాలని, గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఎరిక్షన్ బాబు విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ కన్నబాబు, నియోజకవర్గ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఇంటర్ పాసైన వారికి సర్టిఫికెట్లు సిద్ధం

### - ఆర్ఐఓ సైమన్ విక్టర్



అగ్ని న్యూస్,ఒంగోలు: 2024లో ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థుల ఉత్తీర్ణత సర్టిఫికెట్లు సిద్ధంగా ఉన్నాయని ఆర్ఐఓ ఎ.సైమన్ విక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాలు, జూనియర్ కాలేజీల ప్రిన్సిపల్స్, మార్చి, అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థుల ఉత్తీర్ణత సర్టిఫికెట్లను బుధవారం ఉదయం ఆర్ఐఓ కార్యాలయం నుంచి తీసుకెళ్లాలన్నారు. వాటిని తిరిగి విద్యార్థులకు పంపిణీ చేయాలన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం స్థానంలో

# కొత్త విద్యుత్ స్తంభం ఏర్పాటు

- అగ్ని న్యూస్ ఎఫెక్ట్







అగ్ని న్యూస్, అర్ధవీడు: మండలం లోని పాపినేనిపల్లి గ్రామంలోని రామాలయం వద్ద ఓ విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారి కూలి పోయేందుకు సిద్ధంగా ఉంది. దీనిపై అగ్ని న్యూస్ లో వార్త రావడంతో విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించారు.కేవలం 24 గంటల వ్యవధిలోనే పడిపోయేందుకు సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. అధికారులు స్పందించి ప్రమాదాన్ని నివారించడం పై స్థానిక ప్రజలు, విద్యుత్ శాఖ అధికారులపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

## కార్మికుల,ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



అగ్ని న్యూస్,పెద్దారవీడు: జూలై 10న దేశవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో డిమాండ్స్ డే గా నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అందులో భాగంగా పెద్దారవీడు మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక విధానాలైన లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని, అంగన్వాడి, ఆశ, వివో ఏ, మధ్యాహ్నం భోజన పథకం వంటి ప్రభుత్వ స్కీము లోని స్కీం వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, కార్మికులను గుర్తించాలని, పెన్షన్, సామాజిక భద్రత సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు 42 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఒప్పందాలు , జీవోలు జీవోలు అమలు చేయాలని , సమ్మె సందర్భంగా నాటి ప్రతిపక్ష నేత నేటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని అన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, కంటింజెంట్, పార్ట్ టైం, గెస్ట్ తదితర కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని రెగ్యులర్ చేయాలని ఆయన అన్నారు. ఆటో ,ముఠా, భవన కార్మికులకు సమగ్ర చట్టం చేసి అమలు చేయాలని, మధ్యాహ్న భోజన పథకం వివో ఏ వంటి కార్మికులను తొలగించరాదని, తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ పంచాయతీ రంగాల్లో కార్మికులను రెగ్యులర్ చేయాలని పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కే మేరీ, కే కాశిశ్వరి, సావిత్రి, మల్లమ్మ, రామసుబ్బులు రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## అవాస్తవ ఆరోపణలపై శ్రీ కందుల ఓబుల్ రెడ్డి హాస్పిటల్ యాజమాన్యం ఖండన




అగ్ని న్యూస్,మార్కాపురం: తర్లుపాడు మండలం గానుగ పెంట గ్రామానికి చెందిన అమ్మలబ్రోలు రమణ అనే గర్భిణీ స్త్రీ ఈ నెల 8 వ తారీఖు ఉదయం 11 గంటలకు హాస్పిటల్ కి వచ్చి ఉన్నారు. డాక్టర్లు అవసరమైన పరీక్షలు చేసిన పిదప తల్లికి గుర్రపు వాతం ఉండడం వలన తల్లికి ,బిడ్డకి ఇద్దరికీ ప్రమాదం ఉందని సూచించారు. గుర్రపు వాతం వ్యాధి , ఇటువంటి అరుదైన వ్యాధి ఉండటం ప్రమాదకరం.డాక్టర్. ఆంజనేయులు, డాక్టర్. లత , డాక్టర్ శ్రీవాణి , డాక్టర్ మిథున్ కుమార్ లు పరీక్షించి, చర్చించి ఆపరేషన్ చేయడం జరిగింది. డాక్టర్లు అందరూ కలిసి డిస్కస్ చేస్కొని పేషెంట్ అటెండర్స్ తో మాట్లాడి , రిస్క్ గురించి వివరించిన తరువాత అత్యవసర పరిస్థితిలో తల్లికి, బిడ్డకి ప్రమాదం ఉన్నందున ఆపరేషన్ చేయడం జరిగింది. ఆపరేషన్ చేసే సమయం లో పేషెంట్ కి బీపీ పెరగడం, కంట్రోల్ అవ్వక పోవడం వలన ఆపరేషన్ సమయంలో ఎంతో కృషి చేసిన కానీ తల్లిని కాపాడగలిగాము కానీ బిడ్డని కాపడలేక పోయాం. డాక్టర్ ఆంజనేయులు ఇప్పటికీ 30,000 పైగా ఆపరేషన్లు ఎంతో నైపుణ్యంతో చేశారు. పశ్చిమ ప్రకాశ ప్రాంతంలో మా హాస్పిటల్ లో కొన్ని వేల ఆపరేషన్లు ఎంతో జాగ్రత్తగా ఎంతో నైపుణ్యంతో నిర్వహించడం జరుగుతుంది. మా హాస్పిటల్ నందు 24 గంటలు ఎమర్జెన్సీ సేవలతో పాటు ఎమర్జెన్సీ ఆపరేషన్లు కూడా ఎంతో శ్రద్ధతో నైపుణ్యంతో నిర్వహిస్తున్నాము.కరోనా సమయంలో కూడా తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ఎంతో ధైర్యంతో కొన్ని వేల ఆపరేషన్లు చేసి ఎన్నో సేవలు ఉచితంగా అందించిన ఏకైక ఆసుపత్రి. పేషెంట్ పరిస్థితి అటెండర్లకు వివరించినా సరైన అవగాహన లేక సత్య దూరమైన ఆరోపణలు చేశారు.మా స్టాఫ్ నర్సు తో కూడా అనుచిత వ్యాఖ్యలు చేపించారని,ఆసుపత్రి కి వచ్చిన ప్రతి పేషెంట్ ను డాక్టర్లు , స్టాఫ్ మెంబెర్స్ ఎంతో శ్రద్ధతో నైపుణ్యంతో చూసుకోవడం జరుగుతున్నది.కావున ఈ సత్యదూరమైన ఆరోపణలను ప్రజలు ఎవ్వరూ కూడా నమ్మవద్దని మా పైన పేషెంట్ అటెండర్స్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని హాస్పిటల్ యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.



## దోర్నాల వైస్ ఎంపీపీ భర్త మృతి

- పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి

అగ్ని న్యూస్,దోర్నాల: దోర్నాల మండలం వైస్ ఎంపీపీ భర్త సీతారామయ్య మృతి చెందారు. మండలంలో అందరికీ సుపరిచితుడైన పర్చూరి సీతారామయ్య వస్త్ర వ్యాపారం చేసుకుంటూ తను సంపాదించిన దానిలో కొంత సేవా కార్యక్రమాలు చేస్తూ అందరివాడిగా పేరు తెచ్చుకున్నారు.ఆయన కు ఉన్న మంచి పేరుతో వైసిపి తరపున వైస్ ఎంపీపీ గా తన భార్యకి అవకాశం ఇచ్చారు. బుధవారం పర్చూరి సీతారామయ్య గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఒంగోలు నుండి హుటాహుటిన దోర్నాల చేరుకొని పర్చూరి సీతారామయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి భార్య ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు వైసీపీ మండల కన్వీనర్ సర్పంచ్ చిత్తూరి హారిక, గురువా రెడ్డి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఈ రహదారికి మోక్షం ఎప్పుడో ?



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని కొండపేట అండర్ బ్రిడ్జి నుంచి పాములపల్లి కి వెళ్లే దారిలో గల మెటల్ రోడ్డు చిన్నపాటి వర్షానికి బురద మయంగా అస్తవ్యస్తంగా మారి ప్రజలు ఈ రోడ్డు మార్గం గుండా ప్రయాణించాలంటే నరకయాతన పడుతూ తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. టూ వీలర్స్ పై వెళ్లే వాహన చోదకులు జారి కిందపడి గాయాల పాలైన సంఘటనలు కూడా జరిగాయి.పాలకులు మారుతున్నారు తప్ప ఈ రోడ్డు మార్గానికి మోక్షం లభించడం లేదని ఇప్పటికైనా ప్రస్తుతం ఉన్న పాలకులు ,అధికారులు స్పందించి ఈ రోడ్డు మార్గంలో సిమెంట్ రోడ్డు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

# మద్దలకట్ట గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని మద్దలకట్ట గ్రామం కి వచ్చి కాసేపు గ్రామ ప్రజల తో ఎర్రగొండపాలెంఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకోని రండి పరిష్కరిస్తాను అని అందరితో ఆప్యాయంగా మాట్లాడారు.ఎమ్మెల్యే కి మద్దలకట్ట ప్రజలు మా పంచాయతీ లో తీవ్ర నీటి సమస్యఉన్నది అని ప్రజలు అందరూ చెప్పడం జరిగింది. నీటి సమస్యకి తొందరలోనే శాశ్వత పరిష్కార మార్గం చూపిస్తానని గ్రామస్తులకు తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కు కృతజ్ఞతలు తెలియజేసారు.

# చాట్లమడ అగ్రహారం పొలాలలో దొంగలు - బోరుమంటున్న రైతులు



అగ్ని న్యూస్,పెద్దారవీడు: మెట్ట ప్రాంతమైన యర్రగొండపాలెం నియోజకవర్గంలో సాగునీటి సౌకర్యం అంతంత మాత్రమే. వ్యవసాయ బావులు, బోర్లపైనే ఆధారపడి రైతులు సాగు చేస్తుంటారు.రబీకాలంలో ఉద్యాన పంటలకుబోర్లే ప్రధాన వనరు.ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు 500 నుంచి 1000 అడుగుల లోతున ఉంటాయి. ఎంతోవ్యయ ప్రయాసలకోర్చి వీటిని ఏర్పాటు చేసుకుంటున్నారు.విద్యుత్ కనెక్షన్ల కోసం లక్షలు ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో రాత్రివేళ బోర్లతో పాటు వీటి పరిధిలోని విద్యుత్ నియంత్రికలు(ట్రాన్స్ ఫార్మర్లు), ప్యానెల్ బోర్డులు, కేబుల్ వైర్ లను దొంగలు ఎత్తుకెళ్లుతున్నారు. ఒకటీ, రెండు కాదు పదుల సంఖ్యలో రోజూ చోరీ అవుతున్నాయి.ఆరుగాలం కష్టపడి పండించిన పంటకే గిట్టుబాటు ధరలేక, ప్రకృతి విపత్తులతో నష్టానికి గురవుతున్న రైతన్నకు వరుస ఘటనలు మరింత కుంగదీస్తున్నాయి. రూ. లక్షల్లో ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోంది. లోవోల్టేజీ, సరఫరాలో లోపాలు ఉండకూడదని వ్యవసాయ బోర్లకు ట్రాన్స్ఫారిమెర్లకు బిగించిన పానెల్ బోర్డు లు కేబుల్ వైర్ లు ఇవన్నీ చోరీకి గురవుతున్నాయి.

## ఆరితేరిన ముఠా పనే..

విషయానికొస్తే ఎర్రగొండపాలెం నియోజకవర్గం పెద్దారవీడు మండలాల పరిధిలోనీచాట్లమడ అగ్రహారం గ్రామంలో రాత్రివేళ దొంగలు చొరబడి సుమారు 30 మందిరైతుల పొలాల్లోకి వెళ్లి వ్యవసాయ మోటార్లకు బిగించిన ప్యానెల్ బోర్డులు, కేబుల్ వైర్ లు దొంగలించారు.. దీంతో రైతులు ఉదయం పొలంలోకి వెళ్లి చూడగా ప్యానెల్ బోర్డులు, కేబుల్ వైర్ లు లేకపోవడంతో ఒక్కసారిగా కంగుతిన్నారు. సుమారు వాటి విలువ 5 లక్షల వరకు ఉండవచ్చని అంచనా వేయడం జరిగింది.చాట్లమడ అగ్రహారం గ్రామంలో కొండల సమీపంలో పొలాలు ఉన్నాయి. జన సంచారం కనిపించని ప్రాంతాలను దొంగలు ఎంచుకుంటున్నారు. ముందుగానే రెక్కి నిర్వహించి రాత్రివేళ పనికానిస్తున్నారు. సాధారణంగా విద్యుత్తు నియంత్రికలను దొంగిలించాలంటే సరఫరా వ్యవస్థపై అవగాహన ఉండాలి. ఇందులో ఆరితేరిన ముఠాలే ఇలాంటిఘటనలకు పాల్పడి దుకాణాలకు అమ్మేస్తున్నారు. విద్యుత్తు శాఖ అధికారులు ఫిర్యాదు చేసినా స్పందన లేదు.వరుస చోరీల నేపథ్యంలో బాధితులు విద్యుత్తు శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా వారి నుంచి సరైన స్పందన లేదని వాపోతున్నారు. కనీసం కేసులు నమోదు చేయలేదని ఆరోపిస్తున్నారు. విద్యుత్తు శాఖ అధికారులు తామేం చేయలేమని, రైతులే జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంటున్నారు. లక్షల విలువైన ప్రజాధనం దొంగలపాలవుతున్నా రక్షణ చర్యలు లేవని బాధితులు వాపోతున్నారు.

# హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం



అగ్ని న్యూస్,గిద్దలూరు: హెల్మెట్ ధరించడం వల్ల వాహన చోదకులు వారి ప్రాణాలను వారే కాపాడుకోవచ్చని సిఐ సోమయ్య తెలిపారు. గిద్దలూరు పట్టణంలోని మోడంపల్లి సమీపంలో బుధవారం వెహికల్ చెకింగ్ నిర్వహించిన గిద్దలూరు సీఐ సోమయ్య సరైన పత్రాలు లేని వాహనాలను, హెల్మెట్ లేని వాహన చోదకులకు కౌన్సిలింగ్ ఇస్తూ ఇలాంటి మళ్లీ రిపీట్ కాకుండా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం








అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: మండలంలోని స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆ యా సర్పంచ్ లు సభ్యులు తమ సమస్యలను విన్నవించారు. ముఖ్యంగా మండలంలోని మిల్లంపల్లి పంచాయతీకి చెందిన ఏకుల జయమ్మ ముసలారెడ్డి మాట్లాడుతూ గతంలో తాము న్యాయబద్ధంగా ట్యాంకర్లను ప్రభుత్వ నిబంధనలకు అనుకూలంగా సరఫరా చేసామని కానీ నూతన ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే సర్పంచులతో పని లేకుండా గ్రామంలోని కొందరు తెదేపా వర్గీయులు ట్యాంకర్లను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. అసలు తమ అనుమతి లేకుండా ఎలా టాంకర్లు ఏర్పాటు చేస్తున్నారని ఆమె సమావేశంలో ప్రశ్నించారు. న్యాయబద్ధంగా తాము ప్రజల అనుమతితో బాధ్యతలు స్వీకరించమని కానీ తమ ఆమోదం లేకుండానే ట్యాంకర్లను ఏర్పాటు చేశారంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్లే అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వీరభద్రపురం గ్రామానికి చెందిన సభ్యులు శేషు మాట్లాడుతూ దశాబ్దాలుగా పాఠశాలల్లో కుకింగ్ ఏజెన్సీలు, పాఠశాల వాచ్మెన్లు బాధ్యతలు నిర్వహిస్తున్నారని కానీ నూతనంగా అధికారం చేపట్టిన ఇన్చార్జి వర్గీయులు ఆయా గ్రామాల్లో స్థానికులతో పని లేకుండా వెంటనే మీరు రాజీనామాలు చేయాలని లేని పక్షంలో ఇబ్బందులు పడతారని హెచ్చరికలు జారీ చేయడం ఎంతవరకు సమంజసం అంటూ ఆయన అన్నారు. ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి కానీ ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న వారంతా క్రింది స్థాయి వర్గీయులు పేదలు మాత్రమే అని వారిని సైతం ఇబ్బందులకు గురి చేయటం భావ్యమా అంటూ ఆయన అన్నారు. ఏ ప్రభుత్వమైనా పేదలకు న్యాయం చేకూర్చే విధంగా ఉండాలని అలా కాక ప్రతీకార చర్యలు చేపడుతూ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్న కార్యక్రమం కేవలం ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో మాత్రమే జరుగుతుందన్నారు. మరి ఎవరు ఎందుకు చేస్తున్నారు అర్థం కావడం లేదని ఆయన తెలిపారు. అలాగే తెదేపా వర్గానికి చెందిన కొందరు గతంలో ఒక ప్రాంతంలో బోరు ఏర్పాటు జరిగితే మరొక ప్రాంతంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఏర్పాటు చేశారని ఎవరి ఆమోదం అనుమతి మేరకు ఈ ప్రక్రియ చేపట్టారని వారు ప్రశ్నించారు. మొత్తం మీద పట్టణంలో బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశ కార్యక్రమం వాడి వేడిగా జరిగింది. ఆ పార్టీ వర్గీయులు ఒకరిపై ఒకరు ప్రశ్నలు వర్షాన్ని కురిపించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వై నాగేశ్వరరావు ప్రసాద్, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్ లతోపాటు స్థానిక నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలలో రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదు

రాజకీయ నాయకుల జోక్యంతో పాఠశాలలో వంటలు చేస్తున్న వారిని,స్వీపర్ లను తొలగించి వారి పొట్ట కొట్టడం సరైన పద్ధతి కాదు అంటూ వైసీపీ వైస్ ఎంపీపీ అది శేషు మండల సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీశారు.

# ప్రమాదాల నుండి రక్షణ కల్పించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది




అగ్ని న్యూస్, గిద్దలూరు: ప్రస్తుత స్పీడ్ యుగంలో ప్రతి మనిషికి ప్రతి కుటుంబానికి ద్విచక్ర వాహన అవసరము ఎంతో ఉంది. ద్విచక్ర వాహనములు ఎక్కువవడంతో ట్రాఫిక్ సమస్యలు కూడ ఎక్కువై రోడ్డు మీద ప్రయాణిస్తున్నప్పుడు ఎప్పుడు, ఎవరు ఎటువైపు నుండి అడ్డు వస్తారో తెలియదు. ఆ సమయంలో ద్విచక్ర వాహనములు అదుపు కాక ప్రమాదములు ఎక్కువ జరుగుతున్నాయని ప్రమాదాల నుండి రక్షణ కల్పించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ ఏ. ఓంకార్ తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఎక్కువశాతం మందికి తలకు బలమైన గాయములు తగలటం వలన మృత్యువాత పడుతున్నారని దీనిని గమనించిన ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు వారు ద్విచక్ర వాహనం నడిపే వారికి, వాహనం వెనుక కూర్చున్న వారికి ప్రమాదముల నుండి రక్షణ పొందుటకై తప్పనిసరిగా హెల్మెట్ ధరించవలసిన ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని ఇచ్చిన అదేశాలలో భాగంగా బుధ వారం గిద్దలూరు కోర్టుల ప్రాంగణములో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సధస్సుకు ముఖ్య అతిధిగా హాజరైన ఏ. ఓంకార్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ ద్విచక్ర వాహనమును నడిపేవారు, వెనుక కూర్చున్న వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, ప్రమాదముల నుండి రక్షణ పొందాలని తెలిపారు. పనుల మీద బైటకు వెళ్లిన వారు ద్విచక్రవాహనం ఉపయోగిస్తున్నట్లు ఐతే తప్పక హెల్మెట్ ధరించి, పనులు ముగించుకొని క్షేమంగా ఇంటికి చేరాలని ఆకాంక్షించారు. లేనిచో మోటార్ వెహికల్స్ చట్టము ప్రకారం ఫైన్ విధించ బడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఆడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి బి. మేరి సారా ధానమ్మ, .పి ఎన్ శేషశయనారెడ్డి ప్రెసిడెంట్, గిద్దలూరు న్యాయవాదుల సంఘం అద్యక్షులు, ఎస్ కే.ఉస్మాన్ షరీఫ్, వైస్ ప్రెసిడెంట్ యూ.మల్లికార్జునరావు, సెక్రటరీ, న్యాయవాదుల సంఘం, సీనియర్ ,జూనియర్ న్యాయ వాదులు, గిద్దలూరు కోర్టులలో పనిచేసే సిబ్బంది, న్యాయవాదుల గుమస్తాల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర,
మార్కాపురం

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో

## పాలంక తిరునాళ్లకు ప్లాస్టిక్ పూర్తిగ నిషేధము




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: నాగార్జున సాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వు లోని గంజివారిపల్లి రేంజ్ పరిధిలో జూలై 16 నుంచి 18 వరకు తొలి ఏకాదశి పండుగ సందర్భంగా జరిగే పాలంక వీరభద్రస్వామి తిరునాళ్లకు పూర్తిగా ప్లాస్టిక్ రహితంగా నిర్వహించాలని ప్రాజెక్ట్ టైగర్, మార్కాపురం డివిజన్ డిప్యూటి డైరెక్టర్ విఘ్నేశ్ అప్పావ్ ఆదేశాలు జారీచేశారని గంజివారిపల్లి రేంజ్ కార్యాలయంలో బుదవారం నాడు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో అటవీక్షేతాధికారి యస్.వి. సుబ్బారావు తెలిపారు.ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ తిరునాళ్లకు వచ్చే వారు ప్లాస్టిక్ నీళ్ళ సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ ప్లేట్లు, మరేదైన ఇతర సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వెంట తెచ్చుకోవద్దని అలా తెచ్చుకుంటే ఒక్కొక్కరికి రూ. 1000 వరకు జరిమాన విధించ బడుతుందని ఆయన వెల్లడించారు. అడవిలో మద్యము సేవించిన,అడవికి నిప్పు పెట్టిన వారిపై రూ.2000 వరకు జరిమానతో పాటు కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. చెత్త కుండిలు, నీళ్ళ ట్యాంకర్లు ఏర్పాటు.పాలంకకు వెళ్లు మార్గములో తడి, పొడి చెత్తలను వేరువేరుగా వేయడానకి ప్రత్యేక చెత్త కుండీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## కార్మిక చట్టాలను అమలు చేయాలి - సిఐటియు




అగ్ని న్యూస్, గిద్దలూరు: సిఐటియు ఆధ్వర్యంలో గిద్దలూరు ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఆల్ ఇండియా డిమాండ్స్ డే నిరసన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బుధవారం కార్మికుల కోరికల రోజుగా అన్ని మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.కేంద్ర ప్రభుత్వం ఎన్నికల అనంతరం కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్ అమలు చేయడానికి ఉత్తర్వులు జారీ చేయడానికి సిద్ధ పడుతుందని ఆరోపించారు. లేబర్ కోడ్ బిల్లు అమలు జరిగితే కార్మిక హక్కులు హరించుకుపోతాయని అన్నారు.సమ్మె చేసే హక్కు, జీతాల పెంపుకై చేసే పోరాటం, ఉద్యోగ భద్రత కనీస వేతనాలు అమలు, ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్, తదితర డిమాండ్లు ప్రభుత్వం, యాజమాన్యం అమలు చేయకుండా కాలయాపన చేస్తాయని అన్నారు. ఇటువంటి లేబర్ కోడ్ అమలు చేయకుండా కార్మికులు పోరాటం ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలు యధావిధిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత స్కీం వర్కర్ల మీద రాజకీయ వేధింపులు పెరుగుతున్నాయని అన్నారు. వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను, మధ్యాహ్న భోజనం ,ఆశ, మెప్మా ఆర్పీలు, వీఆర్ఏ,వివో ఏ ,అంగన్వాడి ,మున్సిపల్ , స్కూల్ శానిటేషన్ వర్కర్స్, స్వచ్ఛభారత్ కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు మండలఅధ్యక్ష కార్యదర్శులు జి పద్మ, బి నర్సింహులు, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు జి నాగయ్య, ఎం మురళి,స్కూల్ శానిటైజర్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.కె సమీరా, ముఠా కార్మిక సంఘం నాయకులు పి శ్రీనివాసులు స్వచ్ఛభారత్ కార్మిక సంఘం నాయకులు జి ఆనందరావు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు జి విశ్రాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



# సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ డిమాండ్స్ డే



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల: కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని జూలై 10న దేశవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో డిమాండ్స్ డే గా నిరసన వ్యక్తం చేయడంలో భాగంగా పెద్ద దోర్నాల లో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక విధానాలైన లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని, అంగన్వాడి, ఆశ, వివో ఏ, మధ్యాహ్నం భోజన పథకం వంటి ప్రభుత్వ స్కీము లోని స్కీం వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, కార్మికులుగా గుర్తించాలని, పెన్షన్, సామాజిక భద్రత సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు 42 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఒప్పందాలు , జీవోలు  అమలు చేయాలని , సమ్మె సందర్భంగా నాటి ప్రతిపక్ష నేత నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని  డిమాండ్ చేశారు. ఆటో ,ముఠా, భవన కార్మికులకు సమగ్ర చట్టం చేసి అమలు చేయాలని, మధ్యాహ్న భోజన పథకం వివో ఏ వంటి కార్మికులను తొలగించరాదని,తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ పంచాయతీ రంగాల్లో కార్మికులను రెగ్యులర్ చేయాలని పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వై సుబ్బమ్మ,, ఎస్.కె ముంతాజ్, వెంకట లక్ష్మి, వెంకటరత్నం, నాగేంద్ర, మల్లీశ్వరి, మరియమ్మ ,సత్తి బాయి, అలివేలు, బాలాకుమారి, పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు లయన్స్ క్లబ్ చేయూత





అగ్ని న్యూస్, కంభం: కంభం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేగిరెడ్డి ఓబుల్ రెడ్డి సహకారంతో, బుధవారం సాయంత్రం స్థానిక వెనుకబడిన తరగతుల, బాలికల వసతీ గృహం నందు ఉంటున్న విద్యార్థినులకు వివిధ రకాల వస్తువులను పంపిణీ చేశారు పరీక్ష అట్టలు, పిన్ మెషిన్ లు, ఫెవిస్టిక్, పెన్నులు, పెన్సిల్లు, ఎరైజర్ లు, తదితర వస్తువులను చేగిరెడ్డి ఓబుల్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. వసతి గృహా విద్యార్థులకు భవిష్యత్తులో ఎలాంటి అవసరం ఉన్న లయన్స్ క్లబ్ అండగా నిలుస్తుందని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ బైసాని వెంకట రామకృష్ణ, జోన్ చైర్మన్ డాక్టర్ పులి శ్రీనివాస ప్రసాద్, క్లబ్ కార్యదర్శి పేర్లి గుండయ్య, కోశాధికారి సిరిగిరి వెంకటరావు, పాస్ట్ ప్రెసిడెంట్ మొగల్ మహబూబ్ బేగ్, సేవా కార్యక్రమాల చైర్మన్, సయ్యద్ జాకీర్ హుస్సేన్, యన్. కేశవ, కే వి నాగేశ్వర రావు, హాస్టల్ సంరక్షకురాలు పార్వతీ బాయి, తదితరులు పాల్గొన్నారు.





## రాజకీయ వేధింపులు కార్మికులపై నిలిపివేయాలి

### - సిఐటియు నాయకులు గుమ్మా బాలనాగయ్య

అగ్ని న్యూస్,తర్లుపాడు: కార్మికులపై రాజకీయ వేధింపులు నిలిపివేయాలని మార్కాపురం నియోజకవర్గ సిఐటియు నాయకులు గుమ్మా బాలనాగయ్య పేర్కొన్నారు. జాతీయ కోరికల దినోత్సవం సందర్భంగా తర్లుపాడు తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి, అనంతరం డిప్యూటీ తహసిల్దార్ అబ్దుల్ ఖలీల్ కు మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా బాలనాగయ్య మాట్లాడుతూ ప్రస్తుతం కార్మికులపై జరుగుతున్న రాజకీయ వేధింపులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే లేబర్ కోర్సును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అంగన్వాడి, ఆశా,మధ్యాహ్న భోజన పథకం,నేషనల్ హెల్త్ మిషన్, సమగ్ర శిక్ష, వెలుగు,మెప్మా ఉపాధి హామీ, నేకో,ఆయుష్, కేంద్రీయ వ్యవసాయం, 108, 104 తదితర అన్ని పథకాల కార్మికులను గుర్తించి, వారి పనికి తగిన కనీస వేతనం చెల్లించాలని, వారికి పింఛన్ లాంటి సామాజిక భద్రత సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనంగా నెలకు 26 వేల రూపాయలు చొప్పున నిర్ణయించి అమలు చేయాలన్నారు.కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ పార్ట్ టైం గెస్ట్ తదితర కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కాంట్రాక్టర్లను తొలగించినా, కార్మికులను తొలగించకూడదని అందరికీ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న 21 జీవో రద్దు, రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు వెంటనే అమలు చేసి, రెగ్యులర్ చేయాలన్నారు. ఓల్డ్ పెన్షన్ స్కీమును భవన నిర్మాణ కార్మిక సంఘం సంక్షేమ బోర్డును పునరుద్దరించాలన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం నియోజకవర్గ, మండలాల్లోని అన్ని కార్మిక సంఘాల వారు కోరికల దినోత్సవం ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తర్లుపాడు మండల సిఐటియు నాయకులు నాగరాజు, మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం



అగ్ని న్యూస్,కొనకనమిట్ల: మండలం లోని చిన్నారి కట్ట జంక్షన్ సమీపంలో ఎస్ఐ మాధవరావు వెహికల్ చెకింగ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని వాహనాలను, హెల్మెట్ లేని వాహన చోదకులతో కౌన్సిలింగ్ ఇస్తూ ఇలాంటి మళ్లీ రిపీట్ కాకుండా అవగాహన సదస్సు నిర్వహిస్తూ హెల్మెట్ ధరిస్తే మీ ప్రాణాలు మీరే కాపాడుకోవచ్చని ఎస్ ఐ కే మాధవరావు తెలిపారు..




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)